# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 240 | పేజీలు: 4 | వెల: రూ.4/- | సోమవారం 27 ఏప్రిల్ 2026 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## తెలంగాణలో సెన్సస్ 2027

# డిజిటల్ జనగణన ప్రారంభం

### స్వయంగా వివరాలు నమోదు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్



**కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో మే 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదుకు అవకాశం**

**ఈసారి జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టనున్న అధికారులు**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

తెలంగాణలో సెన్సస్ 2027 ప్రక్రియ ఆదివారం అధికారికంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా తన వివరాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా నమోదు చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ (స్వయం నమోదు) ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలో ఈ ప్రక్రియ మొదలైంది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ), సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్లను కలిపి ఒకే యూనిట్‌గా ఈ జనగణన చేపడుతున్నారు. మే 10 వరకు ప్రజలు స్వచ్ఛందంగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవచ్చు. ఈ 15 రోజుల పాటు సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. పౌరులు se.census.gov.in వెబ్‌సైట్‌లోకి లాగిన్ అయి, తమ వివరాలను సమర్పించవచ్చు. ఉదయం 6 గంటల నుంచి అర్ధరాత్రి 12 గంటల వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుంది. ఇందులో గృహ, వసతులు, ఆస్తులకు సంబంధించిన 33 ప్రశ్నలు ఉంటాయి. ఎలాంటి పత్రాలు అవసరం లేదని, 15-20 నిమిషాల్లో ప్రక్రియ పూర్తవుతుందని అధికారులు తెలిపారు. వివరాలు సమర్పించాక వచ్చే సెల్ఫ్ ఎన్యూమరేషన్ ఐడీ (ఎస్ఈ ఐడీ)ని, ..మిగతా 2లో



## మండల స్థాయికి ప్రజావాణి సేవలు

### సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

ప్రజావాణి సేవలు క్షేత్రస్థాయికి విస్తరించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, ప్రజలకు ప్రజావాణి సేవలను మరింత చేరువ చేయాలని సూచించారు. రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని, మండల స్థాయికి విస్తరించాలని దిశానిర్దేశం చేశారు. అర్జీల పురోగతిని అర్జీదారుడికి తెలియజేయాలన్నారు. "ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు ఉండాలి. అర్జీల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి డిజిటల్ ప్లాట్‌ఫాం ఉండాలి. ప్రతిస్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలి. అవసరమైతే అప్పీల్ వ్యవస్థ తీసుకురావాలి. ప్రజలకు నమ్మకంగా ఉ ఒడేలా ప్రజావాణి సేవలు అందించాలి" అని సీఎం అన్నారు రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయడంతో ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ..మిగతా 2లో

# గవర్నర్ స్వీయగణన

### తెలంగాణలో ప్రారంభమైన తొలి విడత జనగణన



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలో 2027 జనాభా లెక్కల (సెన్సస్) తొలి విడత ప్రక్రియ ఆదివారం లాంఛనంగా ప్రారంభమైంది. రాష్ట్ర ప్రథమ పౌరుడైన గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆన్‌లైన్ విధానంలో తన వివరాలను నమోదు చేసుకోవడం ద్వారా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గవర్నర్‌తో పాటు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా అధికారుల సమక్షంలో 'సెల్ఫ్ ఎన్యూమరేషన్' (స్వీయ గణన) ద్వారా తన జనాభా లెక్కల వివరాలను నమోదు చేసుకున్నట్లు సమాచారం. ఈ సందర్భంగా వారు ఆదర్శంగా నిలవడమే కాకుండా, రాష్ట్ర ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. పౌరులంతా తమ కుటుంబ వివరాలను సెల్ఫ్ ఎన్యూమరేషన్ విధానంలో నమోదు చేసుకోవాలని గవర్నర్ కోరారు. ఖచ్చితమైన, సమగ్రమైన జనాభా లెక్కల కోసం ప్రతి కుటుంబం భాగస్వామ్యం అత్యంత కీలకమని, ఏ ఒక్క ఇల్లూ లెక్కల్లోంచి తప్పిపోకూడదని గవర్నర్ స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ స్వీయ గణన ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలిపేలా ప్రజలందరూ ముందుకు రావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆకాంక్షించారు. 2027 సెన్సస్ కోసం ప్రభుత్వం కల్పిస్తున్న ఈ ఆన్‌లైన్ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, దేశ ప్రగతికి తోడ్పడే ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని అధికారులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఈసారి ప్లీనరీ లేదు..

### ప్రతీచోట గులాబీ జెండాలు ఎగరాలన్న కేటీఆర్



2లో..



## అణురంగంలో చారిత్రక విజయం

### డిజిటల్ జనగణనపై ప్రధాని మోదీ కీలక పిలుపు




# మండల స్థాయికి ప్రజావాణి సేవలు

**మొదటి పేజీ తరువాయి...**

ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. ఈ మేరకు ఆదివారం ఉదయం ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులను ఆదేశించారు. వెంటనే రెవెన్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ప్రారంభించాలని తరువాత దశలో మండల స్థాయికి ప్రజావాణిని విస్తరించాలని సూచించారు.

**ప్రజావాణిలో అప్పీల్ వ్యవస్థ:**

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని, సంబంధిత విభాగాలకు పంపించాలన్నారు. పరిష్కార పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలని, ఆలస్యం జరగకూడదని చెప్పారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని సూచించారు. ప్రతి స్థాయిలో ప్రజావాణికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒకస్థాయిలో పరిష్కారం కాకపోతే, పైస్థాయి అధికారికి అర్జీ అందేలా ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని చెప్పారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు.

**బాధ్యులుగా అధికారులు:**

ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని సీఎం స్పష్టం చేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతి తెలుసుకునే వీలుండాలని, ఎక్కడైనా ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతుందని, కిందిస్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని సూచించారు.

**ప్రజాభవన్‌లో విజయవంతంగా..**

ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన మరుసటి రోజే 2023 డిసెంబర్ 8వ తేదీన ప్రజావాణి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి మంగళవారం, శుక్రవారం మహాత్మా జ్యోతిభా పూలే ప్రజా భవన్లో ప్రజావాణి విజయవంతంగా అమలవుతోంది. అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలు, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారు. జిల్లా స్థాయిలోనూ కలెక్టర్ల అధ్వర్యంలో ప్రతి వారం ప్రజావాణి నిర్వహిస్తున్నారు.

# కూకట్‌పల్లి డివిజన్‌లో జనసేనకు యువత భారీ చేరిక

**పార్టీ కార్యాలయంలో ఉత్సాహభరిత వాతావరణం**

**జనసేన పార్టీలో కొత్తగా చేరిన యువతకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించిన పార్టీ కో-ఆర్డినేటర్ ప్రేమకుమార్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**




కూకట్‌పల్లి నియోజకవర్గంలో జనసేన పార్టీకి యువత మద్దతు రోజురోజుకీ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలోని 5వ ఫేజ్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్‌కు చెందిన పలువురు యువకులు అధికారికంగా జనసేనలో చేరారు. పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రజా సేవా కార్యక్రమాలు, ఆయన ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఈ యువత చేరినట్లు తెలిపారు. ఈ చేరిక కార్యక్రమాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గ అడక్ కమిటీ సభ్యుడు వేముల మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ప్రేమకుమార్ కొత్తగా చేరిన యువతకు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రోహిత్ గౌడ్, సాయి శ్రవణ్, భాను ప్రకాష్, రోహన్, సాయి పవన్ తేజ్, భరత్, గణేష్, వర్షిత్ తదితరులు ఉన్నారు.ఈ సందర్భంగా ప్రేమకుమార్ మాట్లాడుతూ జనసేనలో యువతకు విశేష ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తే మంచి నాయకులుగా ఎదగడానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. యువత సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొల్లా శంకర్, రణదీప్, గుణశేఖర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా కూకట్‌పల్లి ప్రాంతంలో జనసేన పార్టీ బలం పెరుగుతున్న సంకేతంగా ఈ యువత చేరిక నిలిచింది.

## శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి

# 333వ ఆరాధన మహోత్సవాలు

**విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి ప్రత్యేక పూజలు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**




కూకట్‌పల్లి నియోజకవర్గం, బాలానగర్ మండలంలోని ఫతేనగర్ డివిజన్‌లో భక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక వాతావరణం నిండిన విశేష కార్యక్రమం ఘనంగా జరిగింది. మహానుభావుడు పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సమితి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించారు. భక్తుల హాజరుతో ప్రాంతం ఆధ్యాత్మిక కాంతితో నిండిపోయింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఫతేనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్, బాలానగర్ మాజీ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కంచి మహేందర్, పులి శ్రీకాంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పండాల సతీష్ గౌడ్, పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారు భవిష్యత్తును ముందుగానే తెలిపిన మహానుభావుడని, ఆయన కాలజ్ఞానం నేటికీ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సమాజానికి ఆధ్యాత్మిక విలువలు, నీతి, నమ్మకం పెంపొందించడంలో స్వామివారి బోధనలు ఎంతో కీలకమని అన్నారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు జయరాములు, రెడ్డప్ప డివిజన్ అధ్యక్షులు డాక్టర్ కిరణ్ కుమార్, శ్రీశైలం, సునీల్ బ్రహ్మచారి, గోవింద్, కృష్ణ, రవి, పులి శ్రీకాంత్ పటేల్, హైదరాబాద్ కాంగ్రెస్ మాజీ జెంట్స్ సెక్రటరీ అశోక్ చారి, కనతాల శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు. మధ్యాహ్నం నుండి నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తులకు విశేషంగా ఆకట్టుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. సేవా భావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం ప్రాంత ప్రజల ప్రశంసలను పొందింది. ఈ మహోత్సవం ద్వారా భక్తి, సేవా భావం, సామాజిక ఐక్యత మరోసారి ప్రతిఫలించాయి. పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

# మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలియజేయాలి: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





పూజల్లో పాల్గొన్న నాయకులు

**ఉడేంగడ్డ లో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన పూజలు**

**రాజేంద్రనగర్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

మన సంస్కృతి సాంప్రదాయాలు భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ అన్నారు. ఆదివారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి డివిజన్ లోగల ఉడేంగడ్డ పల్లె చెరువులో బొడ్రాయి ప్రతిష్టాపన పూజలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా రాజేంద్రనగర్ శాసనసభ్యులు టి ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు,టిప్రేమ్ దాస్ గౌడ్, మైలర్ దేవ్ పల్లి కాంగ్రెస్ అధ్యక్షులు ధనంజయ,తెలంగాణ రాష్ట్ర మహనీయుల కమిటీ కో.ఛైర్మెన్ సుదర్శన్ బాబు, బిజెపి నాయకులు సంతోష్ గౌడ్ , ఎమ్.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు వనం నర్సింహా మాదిగ, రాజేంద్రనగర్,మహనీయుల జయంతుల కమిటీ అధ్యక్షులు దాసరి రమేష్,,ఎడ్లకాడి సూర్యం , చంద్ర శేకర్, ఎస్ సి ఆర్ పి సొసైటీ నాయకులు మన్నె శేకర్ , బస్తీ సభ్యులు వై హరి చరణ్ , వై శ్రీనివాస్, కిషోర్ వై సురేష్, జి కృష్ణ , ఎస్.జగదీష్ ,వై యాదగిరి బి ప్రభాకర్, వై గౌతమ్ , బస్తీ సభ్యులు పాల్గొన్నారు.



# తెలంగాణలో సెన్సస్ 2027 డిజిటల్ జనగణన ప్రారంభం

**మొదటి పేజీ తరువాయి...**

వెరిఫికేషన్ కోసం వచ్చే సిబ్బందికి చూపించాల్సి ఉంటుంది. ఇది భారత దేశంలోనే మొట్టమొదటి పూర్తిస్థాయి డిజిటల్ జనగణన కావడం విశేషం. అలాగే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత జరుగుతున్న తొలి సెన్సస్ కూడా ఇదే. ఈసారి కులగణన కూడా చేపట్టనున్నారు. మే 11 నుంచి జూన్ 9 వరకు ఇంటింటికి తిరిగి వివరాలు సేకరించే ప్రక్రియ ఉంటుంది. ఈ కార్యక్రమంలో సెన్సస్ ఆపరేషన్స్ డైరెక్టర్ భారతి హోళికేరి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఈసారి ప్లీనరీ లేదు..

**బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాలు ఎగరేయాలని పిలుపు**

**సోమవారం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం**

**వేసవి తీవ్రత దృష్ట్యా ప్లీనరీకి బదులు కార్యవర్గ సమావేశం**

**ఆహ్వానం ఉన్నవారు మాత్రమే రావాలని నేతలకు కేటీఆర్ సూచన**

**నియోజకవర్గాల్లోనే వేడుకలు జరపాలని కార్యకర్తలకు విజ్ఞప్తి**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**


భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం రాష్ట్రవ్యాప్తంగా పార్టీ జెండాలు ఎగరేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నాడు పార్టీ నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ విషయం తెలిపారు. గ్రామాలు, పట్టణాలు, నియోజకవర్గ కేంద్రాల్లో జెండా వందనం చేసి వేడుకలు జరపాలని అన్నారు. ఈ సందర్భంగా సోమవారం తెలంగాణ భవన్‌లో రాష్ట్ర స్థాయి ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నట్లు కేటీఆర్ ప్రకటించారు. వాస్తవానికి ప్లీనరీ నిర్వహించాల్సి ఉన్నప్పటికీ, ఇటీవల జగిత్యాలలో భారీ సభ నిర్వహించడం, ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఈసారికి కార్యవర్గ సమావేశానికే పరిమితం చేస్తున్నట్లు వివరించారు. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రజాప్రతినిధులకు మాత్రమే ఆహ్వానాలు పంపినట్లు పార్టీ స్పష్టం చేసింది. ఆహ్వానం ఉన్నవారు మాత్రమే తెలంగాణ భవన్‌కు రావాలని, మిగతా నాయకులు తమ తమ నియోజకవర్గాల్లోనే ఉండి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమం కోసం 2001లో కేసీఆర్ టీఆర్ఎస్‌ను స్థాపించగా, 2014లో ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. దేశవ్యాప్తంగా విస్తరించే ప్రణాళికతో 2022లో పార్టీ పేరును బీఆర్ఎస్‌గా మార్చారు. అయితే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ చేతిలో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది.

# అణురంగంలో చారిత్రక విజయం

**తమిళనాడులోని కల్పకంలో ఉన్న 500 మెగావాట్ల ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్**

**మన్‌కీ బాత్ 133వ కార్యక్రమంలో మోదీ**

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26(నమస్తే ఉదయం)**



అణుశక్తి పరిశోధనల్లో భారత్ మరో ముందడుగు వేసిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. తమిళనాడులోని కల్పకంలో ఉన్న 500 మెగావాట్ల ప్రోటోటైప్ ఫాస్ట్ బ్రీడర్ రియాక్టర్ దేశ దీర్ఘకాలిక అణు వ్యూహంలో ఓ మూలస్తంభమని అభివర్ణించారు. ఈ విషయంలో మన అణు శాస్త్రవేత్తలు విజయాన్ని సాధించి దేశానికి గొప్ప పేరు తీసుకువచ్చారన్నారు. ఈ అణు రియాక్టర్‌ను పూర్తిగా స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించడం విశేషమన్నారు. పౌర అణు కార్యక్రమాన్ని శాస్త్రవేత్తలు మరింత ముందుకు తీసుకువెళ్తున్నారని.. వారి కృషి దేశ నిర్మాణానికి గణనీయమైన తోడ్పాటు అందిస్తోందని తెలిపారు. ఆదివారం మన్‌కీ బాత్ 133వ కార్యక్రమంలో మోదీ మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ప్రస్తావించారు.మరోవైపు పవన శక్తి ఉత్పత్తిలోనూ భారత్ మరో మైలురాయి దాటిందని మోదీ చెప్పారు. దేశం ముందుకు వెళ్లాలంటే సౌర, పవన శక్తులు చాలా ముఖ్యమన్నారు. పునరుత్పాదక విద్యుత్తు వల్ల భవిష్యత్తు భద్రంగా ఉంటుందన్నారు. పవన శక్తి ఉత్పత్తిలో భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థానంలో ఉందని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రస్తుతం 56 గిగావాట్లకుపైగా పవన శక్తిని ఉత్పత్తి చేస్తున్నామన్నారు. గతేడాదితో పోలిస్తే 6 గిగావాట్ల పవన శక్తి అదనంగా ఉత్పత్తి అవుతోందన్నారు.

**ప్రతిఒక్కరు జనగణనలో పాల్గొనాలి..**

ప్రస్తుతం దేశవ్యాప్తంగా జరుగుతున్న జనాభా లెక్కల ప్రక్రియ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని.. పౌరులందరిదీ అని మోదీ అన్నారు. ప్రతిఒక్కరు ఇందులో పాల్గొనాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల నుంచి సేకరించిన సమాచారాన్ని పూర్తిగా సురక్షితంగా, గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. భారత జనాభా లెక్కల ప్రక్రియ ప్రపంచంలోనే అతిపెద్దదని పేర్కొన్నారు. 2027 జనాభా లెక్కల వివరాలను డిజిటల్ రూపంలో నమోదు చేస్తున్నట్లు వెల్లడించా. సిబ్బంది మొబైల్ యాప్ ద్వారా ప్రజల వివరాలు నమోదు చేస్తారని చెప్పారు. తమ సమాచారాన్ని స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కూడా ప్రజలకు ఇస్తున్నట్లు వెల్లడించారు



కాలువలో మునిగిన యువకుల మృతదేహాల కోసం గాలిస్తున్న ఈతగాళ్లు

# హిమాయత్ సాగర్ దర్వాజ వద్ద కాలువలో నీట మునిగి ఇద్దరు ఆటో డ్రైవర్ల దుర్మరణం

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

హిమాయత్ సాగర్ దర్వాజ ల వద్ద ఉన్న కాలువ లో ఈత కోసం దిగిన ముగ్గురు ఆటో డ్రైవర్లలో ఇద్దరు నీట మునిగి మరణించారు. ఈ సంఘటన ఆదివారం మద్యాహ్నం జరిగింది. వివరాలను ఎస్ఐ రాఘవేందర్ వెల్లడించారు. టోలిచౌకి హకీంపేట్ కాలనీ కి చెం దిన ఆటో డ్రైవర్ లు మహ్మద్ షాబాజ్ (24), సమీర్ (22), పీరంచెరువు కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ సల్మాన్ (22) స్నేహితులు. వీరు ముగ్గురు ఆదివారం ఉదయం 11:30 గంటలకు హిమాయత్సాగర్ దర్వాజ ల వద్ద ఉన్న నీటి కాలువ వద్దకు ఈత కోసం వచ్చారు. ముగ్గురు నీటిలోకి దిగారు. కాలువ లో రాళ్లు ఉండటం, వాటి మధ్య లోతు ఎక్కువగా ఉండటంతో నీటిలో దిగిన మహ్మద్ షాబాజ్ (24), షేక్ సల్మాన్ (22) లు నీట మునిగి గల్లంతైనారు. సమీర్ బయట పడ్డాడు. అక్కడున్న వారు హిమాయత్సాగర్ కు చెందిన గజ ఈతగాళ్లను రప్పించగా వారు గల్లంతైన ఇద్దరు యువకుల మృ తదేహాలను బయటకు తీశారు. షేక్ సల్మాన్ తండ్రి మహబూబ్ మియా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



వాసవీ మాత జయంతి కార్యక్రమంలో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్

# ఘనంగా వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతి ఉత్సవాలు

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ మాత జయంతి సందర్భంగా ఆదివారం కాటేదాన్ టీఎన్జీవోస్ కాలనీలో గల వాసవీ దేవాలయంలో అమ్మవారికి అభిషేకాలు, కుం కుమార్చన లు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



కుంకుమార్చన లో పాల్గొన్న మహిళలు


అమ్మవారి దయ అందరిపై ఉండాలని మొక్కులు చెల్లిం చారు. ప్రతి సంవత్సరం వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జయంతి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తు వస్తున్నారన్నారు. ఆధ్యాత్మిక చింతన మనుషులలో మంచి మార్గాన్ని నేర్పిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ టి ప్రేందాస్ గౌడ్, దేవాలయ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం పెద్దలు అర్థం లక్ష్మయ్య గుప్తా, సిరంగి బుచ్చయ్య గుప్తా, వీరబొమ్మ లింగయ్య గుప్తా, ఎ లక్ష్మీనారాయణ గుప్తా, కలకొండ రామలింగయ్య గుప్తా, డాక్టర్ సరాబు అనంతం గుప్తా, వీరబొమ్మ సురేశ్ గుప్తా, అర్థం శ్రీనివాసులు గుప్తా, పానుగంటి శేఖర్ గుప్తా లతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# మేడేను విజయవంతం చేయాలి: ఏఐటీయూసీ

**రాజేంద్రనగర్,ఏప్రిల్26(నమస్తే ఉదయం)**

రాబోయే మేడేను విజయవంతం చేయాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాల నర్సింగ్ రావు,సిపిఐ మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎంఏ రియాజ్,లు అన్నారు.రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని రాజేంద్రనగర్ లేబర్ అడ్డాలో ఏఐటీయూసీ రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎండీ సలీం,సయ్యద్ ఖాజా అధ్యక్షతన మేడే గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన వారు మాట్లాడుతూ...కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయన్నారు.కార్మికులంతా ఐక్యంగా పోరాటాలు సాగిస్తే రాబోయే రోజుల్లో కార్మికుల హక్కులను సాధించుకోవచ్చుని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కార్యాలయం కార్యదర్శి ఈ.సత్యం,సిపిఐ చింతల్ మెట్ కార్యదర్శి ఎండి సాబీర్,ఏఐటీయూసీ సీనియర్ నాయకులు అలీ,సయ్యద్ సలీం,దర్శనాల శ్రీనివాస్, మహేష్,బంటి,అంజయ్య భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# బాలల భద్రత,రక్షణ, మాదక ద్రవ్యాలకు వద్దు చెప్పండి


## సంక్షేమ వారోత్సవాలను సమర్థవంతంగా నిర్వహించాలి: రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**రాజేంద్రనగర్,ఏప్రిల్26(నమస్తే ఉదయం)**

ఈనెల 27 నుండి మే5 వరకు బాలల భద్రత,రక్షణ,మాదక ద్రవ్యాలకు వద్దు చెప్పండి సంక్షేమ వారోత్సవాలు"కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఆర్డీవోలు, తహసిల్దార్లు,ఐసిడిఎస్ అధికారులు,మున్సిపల్ కమిషనర్లు,పోలీసు అధికారులు, సంబంధిత అధికారులతో బాలల భద్రత,రక్షణ-మాదకద్రవ్యాలకు వద్దు చెప్పండి సంక్షేమ వారోత్సవాలు"పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన మూడు అంశాలను సమర్థవంతంగా నిర్వహించడం జరిగిందని,అదేవిధంగా ఈనెల 27 (సోమవారం) నుంచి జరగనున్న "బాలల భద్రత,రక్షణ-మాదక ద్రవ్యాలకు వద్దు చెప్పండి సంక్షేమ వారోత్సవాలు" రోజువారీ కార్యక్రమాలలో అధికారులు అందరూ ఇదే స్ఫూర్తితో పాల్గొని సమర్థవంతంగా విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.రంగారెడ్డి జిల్లా 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' ద్వారా నిర్దేశించిన కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని బాలల భద్రత,రక్షణ-మాదక ద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారోత్సవాలను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్మయి,డిప్యూటీ కలెక్టర్ కె శ్రీనివాస్,జిల్లా సంక్షేమ అధికారి శ్రీలత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి లలితా దేవి,ఆర్డీవోలు,తహశీల్దారులు,మున్సిపల్ కమిషనర్లు,పోలీసు అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నల్లాలలో కలుషిత జలాలు

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**



గగన్ పహాడ్ దళిత బస్తీలో మంచినీటి నల్లాలలో కలుషిత జలాలు వస్తున్నాయని, ఆ బస్తీకి చెందిన దళిత నాయకులు తలారి అశోక్ తెలిపారు. ఆదివారం వచ్చిన రక్షిత మంచినీరు పట్టుకోవడానికి నల్లాలను ఓపెన్ చేయగా, మురికి నీరు సరఫరా అయ్యాయని వా పోయారు. వారం రోజులుగా ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ఈ విషయంపై రాజేంద్ర నగర్ జలమండలి అధికారులు స్పందించి పరిశీలన చేయాలని కోరారు. మంచినీటి పైపు లైన్ ఎక్కడ లీక్ అవుతుంది.. ఎక్కడ మురుగునీరు కలుస్తుంది అనే వివరాలను తెలుసుకుని సమస్యను పరిష్కరించాలని కోరారు.



# జనగణనలో ప్రజలంతా భాగస్వాములు కావాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపు

**రాజేంద్రనగర్,ఏప్రిల్26(సూర్యరేఖ):**

భారత ప్రభుత్వం జనగణన--2027లో భాగంగా ప్రారంభమయ్యే మొదటి దశ ఇండ్ల జాబితా,ఇండ్ల గణన స్వీయ నమోదు ప్రక్రియలో జిల్లా ప్రజలు,అధికారులు బాధ్యతగా పాల్గొనాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు.ఆదివారం ఉదయం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి,అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) కె.శ్రీనివాస్,డిఆర్ఓ సంగీతలతో కలిసి ఇండ్ల గణనకు సంబంధించిన పోస్టర్ ను రిలీజ్ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఇండ్ల గణన,స్వీయ గణన ద్వారా తమ వివరాలను పోర్టల్ లో నమోదు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలోని అన్ని శాఖల అధికారులు,ఉద్యోగులు,విద్యావంతులు,ప్రజలు అందరూ ఇండ్ల గణన స్వీయ నమోదు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇండ్ల గణన స్వీయ నమోదు కోసం ఈ నెల 26వ తేదీ నుండి మే10వ తేదీ వరకు పోర్టల్ అందుబాటులో ఉంటుందన్నారు.హ్ట్ట్జుం://ఒవ.ఎవఅంబం.వ్రశీజ.ఱఅపోర్టల్ ద్వారా ఎవరికి వారు ఇండ్ల గణన స్వీయ నమోదు చేసుకోవచ్చని తెలిపారు.భారత ప్రభుత్వం జన గణన -2027 ప్రక్రియను రెండు దశలలో చేపడుతోందని అన్నారు.మొదటి దశలో మే11నుండి జూన్9వ తేదీ వరకు ఇండ్ల గణన చేస్తారని కలెక్టర్ వివరించారు.రెండవ దశలో 2027ఫిబ్రవరి9వ తేదీ నుండి 28వ తేదీ వరకు జనాభా గణన,కులగణన ఉంటుందన్నారు.ఇందులో భాగంగానే ఈ నెల 26 నుండి ఇండ్ల గణన యొక్క స్వీయ గణన ప్రారంభం అవుతుందని అన్నారు.ప్రతి ఒక్కరు స్వీయ గణనలో పాల్గొనాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు.ఇండ్ల గణన కోసం మే11నుంచి జూన్ 9వరకు ఇంటి వద్దకు వచ్చే నమోదు అధికారికి అన్ని వివరాలు తెలియజేయాలని సూచించారు.జన గణన వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ తెలిపారు.ప్రజలందరూ తప్పనిసరిగా స్వీయ నమోదు చేసుకుని,ఇండ్ల గణనకు వచ్చే అధికారికి సరైన సమాచారాన్ని ఇచ్చి దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు.స్వయంగా వివరాలను నమోదు చేసుకునే సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ అనేది రాష్ట్రంలో ఇండ్ల గణన ప్రారంభం కావడానికి సరిగ్గా 15 రోజులు ముందు నుంచి ఏప్రిల్ 26 నుంచి మే10వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కే.శ్రీనివాస్,జిల్లా రెవెన్యూ అధికారి టీఎల్ సంగీత,జిల్లా సెన్సస్ ఇన్చార్జి శిరీష,ఎన్నికల,సెన్సస్ విభాగం అధికారి వినోద్ కుమార్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

# రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా సోలిపేట శ్రీనివాస్ రెడ్డి నియమితులైనారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా పనిచేసిన మంద మకరం దు ఉట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ గా బదిలీ కావడంతో ఆయన స్థానంలో సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ని నియమించారు. సోలిపేట శ్రీనివాస్ రెడ్డి ఇప్పటి వరకు చార్మినార్ జోనల్ మేనేజరుగా బాధ్యతలు నిర్వహించారు. రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ గా నియమితులైన సోలిపేట శ్రీనివాస్ రెడ్డి గతంలో రాజేంద్రనగర్ మునిసిపాలిటీ కమిషనర్ గా పనిచేశారు. అనంతరం ఆయన దక్షిణ మండలం జోనల్ కమిషనర్ గా కూడా పనిచేశారు. ఈ ప్రాంతం గురించి ఆయనకు అనువనువు తెలుసునని పలువురు బినాయకులు గుర్తు చేస్తున్నారు.



మే డే గోడ పత్రిక ను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, కన్యగారి నరసింహ రెడ్డిలు

# మే డే గోడ పత్రిక ఆవిష్కరణ

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

మే డే గోడ పత్రిక ను ఆదివారం ఉదయం రాజేంద్రనగర్ అంబేద్కర్ విగ్రహం ఆవరణలో ఏఐటీయుసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగరావు, రాజేంద్రనగర్ మండల నాయకులు కన్యగారి నర్సింహ్మారెడ్డి, ఎం ఎ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.




మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బీజేపీ నాయకులు

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించిన బీజేపీ నాయకులు

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం చేపట్టిన మన్ కీ బాత్ 133వ ఎపిసోడ్ ను హైదర్ గూడ లో బీజేపీ నాయకులు ఎన్ మల్లారెడ్డి, షాబాద్ విజయ్ కుమార్ లు తిలకించారు. హైదరూడ బూత్ నెంబర్ 210 అధ్యక్షులు పి అనిల్ నివాసంలో ప్రధాని మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించారు. దేశ యువత సాదిస్తున్న ఘన విజయాలను కొనియాడుతూ, పర్యావరణ పరిరక్షణ, డిజిటల్ సాధికారత అవశ్యకత పై ప్రధాని జాతికి దిశా నిర్దేశం చేయడం సం తోషకరమని బీజేపీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కన్వీనర్ నారగూడెం మల్లారెడ్డి, రండారెడ్డి జిల్లా బీజేపీ కార్యాలయ కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ అన్నారు. కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్ బీజేపీ కార్యదర్శి పి గాయత్రి, 238 బూత్ బీజేపీ క్రియాశీల సభ్యురాలు ఎస్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా యోషిత శివాని, శ్రీనుల వివాహ వేడుక







యోషిత శివాని, శ్రీను లతో గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాల ల కరస్పాండెంట్లు.. వదువరులను ఆశీర్వదిస్తున్న డాక్టర్ ఎం సంజీవ స్నేహితులు, పాఠశాలల కరస్పాండేట్లు.. యోషిత శివాని, శ్రీను ల వివాహ వేడుకలో పాల్గొన్న ప్రైవేటు పాఠశాలల కరస్పాండేట్ లు

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రంగారెడ్డి జిల్లా నాయకులు, ప్రభుత్వ వైద్యులు, న్యూ బ్రిలియంట్ విద్యాసంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ మాదరి సంజీవ, మాదరి రమ ల కుమార్తె యోషిత శివాని వివాహం ఆదివారం మందగండ్ల వసంత, మందగండ్ల ముత్యాలు ల కుమారుడు శ్రీను తో మైలర్ దేవుపల్లి శ్రీ దుర్గా కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. వేధ పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషుల సమక్షంలో వివాహ వేడుక జరిగింది. రాజేంద్రనగర్, గండిపేట్ మండలాలకు చెందిన గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం పాలక మండలి సభ్యులు, పాఠశాలల నిర్వాహకులు కుటుంబ సభ్యుల తో కలిసి పాల్గొన్నారు. వివాహ వేడుకలో పాల్గొన్న వందలాది మంది స్నేహితులు వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలియచేశారు.

# 400 కోట్ల ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారు..?

**ప్రభుత్వ భూమిని కాపాడుతామని చెప్పే హైడ్రాధికారులకు ఇది కనబడటం లేదా?**

**కబ్జాకు గురికాకుండా చూసి ప్రభుత్వ పాఠశాలకు చందెల చర్యలు తీసుకోవాలి**

**కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**



హైటెక్ సిటీకి కూతవీటి దూరంలో 400 కోట్ల రూపాయల ప్రభుత్వ భూమి కబ్జా అవుతుంటే రెవెన్యూ అధికారులు హైడ్రాధికారులు ఏం చేస్తున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కూకట్ పల్లి నియోజకవర్గంలోని అల్లాపూర్ డివిజన్ సర్వేనెంబర్ 18లో బిఆర్ఎస్ ప్రభుత్వంలో 4 ఎకరాల ప్రభుత్వ స్థలంలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా తెలుగు మీడియం ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలకు రెండు రెండు ఎకరాల భూమిని కేటాయించి జిహెచ్ఎంసి ద్వారా చుట్టూరా ప్రహరీ గోడ కట్టాలని చెప్పాం. గత ఆరు సంవత్సరాలుగా కోర్టులో స్టే ఉన్నటువంటి స్థలాన్ని ప్రభుత్వ స్థలం అని రుజువు అయిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని అప్పటి నుంచి కలెక్టర్ మంత్రులకు వినతి పత్రాలను అందజేసి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా పాఠశాలను నిర్మించాలని కృషి చేశానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చెప్పారు. కానీ రెవెన్యూ అధికారులు కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన నేతలు కుమ్మక్కై నాలుగు ఎకరాల ప్రభుత్వ భూమి సుమారు 400 కోట్ల రూపాయల విలువ చేసే భూములను కబ్జాదారులు ఏకంగా స్థలంలో మట్టి నింపి ఇంటి నిర్మాణం కోసం జెసిబి తో గుంటలు తీస్తుంటే రెవెన్యూ అధికారులు ఏం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ స్థలాలను కాపాడుతామని మాటలు చెప్పే హైడ్రాధికారులకు 400 కోట్ల విలువ చేసే భూములు గద్దల్లాగా వాలి కబ్జాలు చేస్తుంటే కనబడట్లేదా అని ఎమ్మెల్యే అన్నారు. హైడ్రాధికారులకు ప్రభుత్వ పాఠశాలకు కేటాయించిన స్థలంలో కబ్జాలు నిలిపివేయాలని ప్రభుత్వ పాఠశాలకు చెందేలా చర్యలు తీసుకోవాలని హైడ్రాకు ఫిర్యాదు చేస్తానని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ప్రభుత్వం కానీ రెవెన్యూ అధికారులు కానీ 400 కోట్ల విలువ చేసే భూమిని కాపాడి పాఠశాలకు చెందే విధంగా కృషి చేయాలి తప్ప కబ్జాదారులకు మద్దతుగా నిలబడి పని చేస్తే చూస్తూ ఊరుకోనని కచ్చితంగా ప్రభుత్వ పాఠశాలలకు చెందే విధంగా కష్టపడతానని కబ్జాదారులపై అధికారులు క్రిమినల్ కేసులు పెట్టకపోతే ఊరుకోనని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌసుద్దీన్, ఐలయ్య, కాలనీ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## లక్ష రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధికి ఎల్ ఓ సీ పత్రాలు అందజేత

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గంలో మరోసారి మానవతా పరిమళం వెల్లివిరిసింది. కూకట్ పల్లి డివిజన్ దయరుగూడకు చెందిన జిల్లెల రాణి (56), భర్త నరేందర్ రెడ్డి కుడి కన్ను చికిత్స కోసం నిమ్స్ ఆసుపత్రిలో చేరిన సందర్భంలో, వారికి ఆర్థిక సహాయం అందించబడింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 1,00,000 (లక్ష రూపాయల) ఎల్ వో సి పత్రాన్ని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ చేతుల మీదుగా నరేందర్ రెడ్డి కి అందజేశారు. ఈ సహాయం పట్ల నరేందర్ రెడ్డి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, అలాగే నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గాలి బాలాజీ, మేకల రమేష్, తూము సంతోష్, గంధం రాజు, మేకల సుదర్శన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం అందిస్తున్న సహాయాలు అవసరమైన వారికి చేరుతున్నాయని ఈ ఘటన మరోసారి రుజువు చేసింది.




## జిల్లా ఎస్ పీ కార్యాలయంలో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(నమస్తే ఉదయం)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం వైశాఖ శుక్ల పక్ష దశమి రోజున వాసవి మాత జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది ఈ నేపథ్యంలో, ధర్మం, త్యాగం, అహింసకు చిరస్మరణీయ ప్రతీకగా నిలిచిన వాసవి మాత జయంతిని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ బి. సతీష్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించి, మాతవారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఆమె స్ఫూర్తిదాయక జీవన విధానాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వాసవి కన్యకా పరమేశ్వరి మాత అహింస, ధర్మం, త్యాగానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. ఆమె తన ఆత్మగౌరవాన్ని కాపాడుకుంటూ సమాజానికి శాశ్వత మార్గదర్శకత్వాన్ని అందించారని పేర్కొన్నారు. ఆమె చూపిన సత్యం, న్యాయం, శాంతి మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. అలాగే, వాసవి మాత అహింసా సిద్ధాంతం, ధర్మ పరిరక్షణకు ప్రతీకగా నిలిచారని, ఆమె జీవితం త్యాగం, ఆత్మగౌరవం, సమాజ శ్రేయస్సుకు మార్గదర్శకమని వివరించారు. ప్రతి ఒక్కరూ ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, న్యాయం నెలకొల్పడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.హఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**కొత్తకోట, ఏప్రిల్ 26(నమస్తే ఉదయం)**

వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం తిప్పాయపల్లి గ్రామానికి చెందిన గౌరెడ్డి రమాదేవి ,మహేశ్వర్ రెడ్డి దంపతుల ఏకైక పుత్రిక త్రయా రెడ్డి , అలంపూర్ మండలం క్యాతూర్ గ్రామానికి చెందిన మారం భరత్ సింహారెడ్డి ల వివాహం జెవిఆర్ ఫంక్షన్ హాల్ విలియంకొండ లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లోవనపర్తి జిల్లా సీనియర్ నాయకులు, మూలమల్ల భీమ్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్తకోట మండలం పామ పురం గ్రామం బుస సోమిరెడ్డి గృహప్రవేశము లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జి హరిచంద్ర రెడ్డి ,జి రుక్మాంధ్ర రెడ్డి , జి హేమ సుందర్ రెడ్డి, జి చిన్నారెడ్డి, సల్వా ,రెడ్డి రామిరెడ్డి , పాల్గొని శుభాకాంక్షలు తెలిపినారు




సమావేశంలో పాల్గొన్న శ్రీ గాయత్రీ పొదుపు సంఘం సభ్యులు

## పొదుపు చేయడం మంచిది

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

పొదుపు చేయడం మంచి అలవాటు అని, పొదపు చేయడం వలన ఆ డబ్బు ఆపదలో సహకారిగా ఉంటుందని ఆదర్శ కాలనీ శ్రీ గాయత్రి పొదుపు సంఘం సలహాదారు కుడికాల గుణమ్మ, అధ్యక్షులు ఎదిరె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఎర్వ కుమార స్వామి లు అన్నారు. అత్తాపూర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ ఆదర్శ కాలనీ లో ఉన్న శ్రీ గాయత్రి పొదుపు సంఘం 26వ వార్షికోత్సవం ఆదివారం జరిగింది. 2000 సంవత్సరంలో 14 మంది సభ్యులతో ప్రారంభమైన ఈ సంఘం నేడు 681 మంది సభ్యులకు చేరుకుందన్నారు. పొదుపు సంఘంలో రూ. ఐదు కోట్ల యాభై ఐదు లక్షలు ఉన్నాయన్నారు. సంఘం సభ్యులకు పొదుపు సంఘం కార్యకలాపాల గురించి వివరించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పాలకమండలి సభ్యులు దశపతి భిక్షపతి, దశపతి రాజు, గుర్రం తిరుపతమ్మ, ఎం సత్యనారాయణ, జి నరేశ్ యాదవ్, కె ప్రభాకర్, ఎ బాల్రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**ఖమ్మం జిల్లాలో ప్రారంభించనున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు**

**బుద్వేల్, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**

ఈ నెల 27 నుంచి నాలుగు వారాల పాటు రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన ఆదివారం రాత్రి ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో బాగంగా వ్యవసాయ వర్సిటీ కి చెందిన 400 మంది శాస్త్రవేత్తలు, 400 మంది వ్యవసాయ శాఖ అధికారులతో పాటు 800 మంది వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. 1600ల గ్రామాలలో 2.4 లక్షల మంది రైతులకు వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై



ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య

అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. వ్యవసాయశాఖ సహకారంతో గత రెండు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం రైతు వేదిక ద్వారా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారన్నారు. అదే సమయంలో వివిధ జిల్లాలలో ప్రారంభమౌతుందన్నారు. ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.



## రాబోయేది టీఆర్ఎస్ ప్రభుత్వమే: ఈ కార్తీక్ రెడ్డి

**మూడోసారి సీఎం అయ్యేది కేసీఆర్**

**ఉద్యమ నేత కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు మరోసారి కోరుకుంటున్నారు**

**" బీజేపీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరికలు"**

**శంషాబాద్, ఏప్రిల్ 26(నమస్తే ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నేత, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారని రాజేంద్రనగర్ అసెంబ్లీ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గంలో లోని శంషాబాద్ కు చెందిన బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆదివారం రాజేంద్రనగర్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ ఇంచార్జ్ పి కార్తీక్ రెడ్డి నేతృత్వంలో శంషాబాద్ కి చెందిన బిజెపి సీనియర్ నాయకులు రాహుల్ జై కృష్ణ లు బి ఆర్ ఎస్ లో చేరారు.,నియోజకవర్గ ఇన్చార్జి పట్లోళ్ల కార్తీక్ రెడ్డి పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీలో చేరిన ప్రతీ కార్యకర్త క్రమశిక్షణ, నిబద్ధతతో రాజేంద్రనగర్ నియోజకవర్గము బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతంలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు లేబర్ కోడ్స్ రద్దుకై ఉద్యమిద్దాం

**140వ మే డే నిర్వహించుకోవాలి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 26(నమస్తే ఉదయం)**




గద్వాల జిల్లా కేంద్రంలో టియుసిఐ కార్యాలయంలో టి యు సి ఐ 140వ మేడే పోస్టర్స్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు సి హనుమంతు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రములు మాట్లాడుతూ 1886వ సంవత్సరంలో చికాగో నగరంలో లక్షలాది కార్మికులు పనిగంటలకు వ్యతిరేకంగా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడి రక్తతర్పణతో చిందించిన ఎర్రగుడ్డ తో ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ కార్మిక వర్గం ఉంటే అక్కడ మే 1న మే డే ను జరుపుకుంటుందన్నారు. కానీ నేడు భారతదేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలలో పరిశ్రమలలో షాపింగ్ మాల్స్ లో స్విగ్గి జూమాటోల్లాలో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మిక వర్గానికి 10 గంటలు చేయించుకోవచ్చని కేంద్ర ప్రభుత్వము చట్ట సవరణ చేసింది ఇది ఒక రకంగా శ్రమ దోపిడిని తీవ్రం చేసింది వేతనాల్లో తగ్గింపు ఉద్యోగ భద్రత లేకపోవడం సామాజిక భద్రత లేని స్థితిని ఏర్పరిచింది మేడే స్ఫూర్తి కి విగాథం కలుగుతున్నది భారతదేశ కార్మిక వర్గం స్వతంత్రం కంటే ముందు స్వతంత్రం వచ్చిన తర్వాత అనేక చట్టాలను పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నది విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడలను తీసుకువచ్చింది పని గంటల పెంపు సమ్మె హక్కును కాలరాస్తూ అతి తక్కువ వేతనాలతో కార్మిక వర్గంతో పని చేయిస్తూ భారతదేశ కార్మిక వర్గాన్ని మరింత శ్రమ దోపిడీ చేయడానికి లేబర్ కోడ్స్ ద్వారా మార్పులు చేపట్టింది మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఐక్యతను పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాలి కార్మిక జెండా ఎర్రజెండా ఔన్నత్యాన్ని చాటాలి నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని నినాదించాలి పనికి తగిన ప్రతిఫలం కై పోరాడాలి శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమించాలి అని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ 140వ మే డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా కార్మిక వర్గంలోకి తీసుకువెళ్లాలని కార్మిక హక్కులను కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బీచ్పల్లి రంగన్న రాఘవేంద్ర కిష్టన్న బుజ్జన్న పెయింటర్ వర్కర్స్ యూనియన్ సలీం పాల్గొన్నారు

## నేడు బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పిలుపునిచ్చిన కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 26 (నమస్తే ఉదయం)**



తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం నేడు బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నాయకత్వం ఉదయం 9 గంటలకు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో పార్టీ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్లు, అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, యువ, విద్యార్థి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొనవలసిందిగా మనవి చేశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733